న్యూస్‌రీల్

ఇందారం వద్ద ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం



స్వాగతం పలుకుతున్న బీఎస్పీ నాయకులు

జైపూర్: మండలంలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు రాజ్యాధికార యాత్రలో భాగంగా కుమురం భీం జిల్లా సిరిపూర్‌కు వెళ్తున్న క్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాదాసి రవీందర్, జిల్లా ఇన్‌చార్జి ఆవునూరి రవీందర్, అడ్వైజర్ కొంతం రాజు, జిల్లా నాయకులు శ్రావణ్, విజయ్, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి తుంగపిండి రమేశ్ స్వాగతం పలికారు.

ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వర్టు నిర్మాణం

రామకృష్ణాపూర్: బొక్కలగుట్ట నుంచి ఆందాలమ్మ వెళ్లే దారిలోని మూలమలుపు వద్ద కూలిపోయి ఉన్న కల్వర్టును బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పునర్‌నిర్మించారు. ఈ దారిలో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్న దృష్ట్యా కల్వర్టు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అందుకే ఏపుగా మొలచిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు కూలిన కల్వర్టును పునరుద్ధరించినట్లు రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ బలికొండ కిషన్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేల్పుల రవి, వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విక్రమ్‌గౌడ్, కౌన్సిలర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మారమ్మ బోనాల సందడి

నెన్నెల: మండల కేంద్రంలోని పోచమ్మవాడలో గిరిజన మహిళలు మారమ్మ బోనాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పిల్లాపాపలతో పాడిపంటలతో చల్లగా చూడు తల్లి, మమ్మల్ని దీవించమ్మా అని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

'బీజేపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం'

జన్నారం: బీజేపీతోనే ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా హరినాయక్ అన్నారు. కమల వికాస యాత్రలో భాగంగా సోమవారం మండలంలోని రాంపూర్‌లో పర్యటించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు బీజేపీ అందిస్తున్న సంక్షేమ ఫలాలు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోలి చందు, బూత్ అధ్యక్షుడు తిరుపతి, శక్తి కేంద్రం అధ్యక్షుడు తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కాసిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు బండ శాంకారి ఆధ్వర్యంలో 2023 సంవత్సరం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. మండల విద్యాధికారి దామోదర్‌రావు, పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు అన్నం రమణరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగమల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్నారం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం 2023కు సంబంధించిన మున్నూరు కాపు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి రమేశ్‌కుమార్, తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో అరుణరాణి, ఎంపీవో రమేశ్, ఎస్సై తానాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

వేమనపల్లి: నీల్వాయి, కొత్తగూడెం ప్రైమరీ పాఠశాలలో 'మనఊరు–మనబడి' కార్యక్రమంలో చేపడుతున్న పనులను ఎంపీడీవో లక్ష్మయ్య పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

డీసీపీని కలిసిన జిల్లా పోలీస్ అధికారులు



డీసీపీ అఖిల్ మహాజన్‌తో పోలీస్ అధికారులు

మంచిర్యాలక్రైం: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఇన్‌చార్జి డీసీపీ అఖిల్ మహాజన్‌ను జిల్లా పోలీస్ అధికారులు ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీలు తిరుపతిరెడ్డి, మహేష్, నరేందర్, జిల్లా సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



చెన్నూర్ జగన్నాథాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



ఆలయంలో పూజలు చేస్తున్న ఈవో, భక్తులు



వైభవంగా ముక్కోటి ఏకాదశి

- అభిషేకాలు, అర్చనలతో భక్తుల సందడి
- స్వామివారి దర్శనం కోసం పోటెత్తిన భక్తజనం



బెల్లంపల్లి: విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



శ్రీరాంపూర్: పూజలో పాల్గొన్న జీఎం దంపతులు



జన్నారం: పూజలు చేస్తున్న భక్తులు

మందమర్రిరూరల్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందమర్రిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం గుండా భారీ సంఖ్యలో భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. గోవిందనామంతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పూజలో ఏరియా జీఎం దంపతులు లక్ష్మీ శ్రీనివాస్‌తో పాటు సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిదులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు చేపట్టారు.

లక్సెట్టిపేట: స్థానిక కన్యకాపరమేశ్వరి, ఇటిక్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నస్పూర్: పట్టణంలోని షిర్కే కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఉత్తర ద్వారం గుండా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

జన్నారం: మండలంలోని రాంపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ సీతారామాలయంలో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

చెన్నూర్: పట్టణంలోని జగన్నాథాలయంలో భక్తులు పోటెత్తారు. ఉత్తరద్వార దర్శనం కోసం స్థానిక భక్తులే కాకుండా భీమారం, జైపూర్, మంచిర్యాల పట్టణాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అర్చనలు, అభిషేకాలతో భక్తులు సందడి చేశారు. ఆలయ ప్రాకారంలో 50మంది దంపతులు వత్రాలు నిర్వహించారు.

భీమారం: మండలంలోని శ్రీకోదండరామాలయంలో భక్తులు ఉత్తర ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి స్వామి దర్శనం చేసుకున్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని గుడిపేట గోవింద క్షేత్రంలో ఏకాదశి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణల మధ్య భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తరంలో ఏర్పాటు చేసి భక్తులకు ఉత్తర ద్వారం దర్శన భాగ్యాన్ని కల్పించారు. గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, శరత్‌కుమార్, అధికారులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది, పరిసర గ్రామాల భక్తులు పాల్గొని దర్శనం చేసుకున్నారు.

శ్రీరాంపూర్: నస్పూర్ షిర్కే కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి-రాధాకుమారి, ఏరియా ఎస్ఓటుజీఎం త్యాగరాజు, డీజీఎం శివారావు, సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ దంపతులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

జైపూర్: మండల కేంద్రంలో భూనీల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

బెల్లంపల్లి: మున్సిపాలిటీలోని సుభాష్‌నగర్ బస్తీలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ కోదండ రామాలయంలో భక్తులు బారులు తీరారు. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పూజలు చేసి గరుత్మంతుడు, కుబేరుడు, దశావతారాల విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు సముద్రాల లావణ్య, రమేష్, బీఆర్‌ఎస్ శ్రేణులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లోని ఆలయాల్లో భక్తులు ఉత్తరాద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.



భీమారం కోదండరామాలయంలో...



జైపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో...



హాజీపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



నస్పూర్ షిర్కే కాలనీలో...



తిరుమలగిరి కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో



మందమర్రిరూరల్: పాల్గొన్న జీఎం దంపతులు



వీరాపూర్ అభయాంజనేయస్వామి ఆలయంలో..



లక్సెట్టిపేట: ఇటిక్యాలలో భక్తుల పూజలు

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

మంచిర్యాలఅర్బన్: ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తి సత్తయ్య, బన్న రవీందర్ ఎమ్మెల్యే దివాకర్‌రావును కోరారు. సోమవారం రాత్రి మంచిర్యాలలో టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 317జీవో ద్వారా అన్యాయమైన టీచర్లకు న్యాయం చేయాలని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వివిధ మండలాలకు చెందిన సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

ఏఆర్‌సీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బోరిగం శ్రీనివాస్ తన తండ్రి బోరిగం రాజయ్య జ్ఞాపకార్థం సోమవారం ఏఆర్‌సీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు హాజరై ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించారు. చరణ్ టీం ట్రోఫీ విజేతగా నిలువగా, రన్నరర్స్‌గా సన్ని టీం నిలిచింది. విజేతలకు టీఆర్‌ఎస్ యువనాయకుడు, నడిపెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నడిపెల్లి విజిత్‌రావు ట్రోఫీ, బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్లు గాదె సత్యం, సుదమల్ల హరికృష్ణ, పోరెడ్డి రాజు, సురేష్ బల్దువా, అంకం నరేశ్, మోతె సుజాత, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పల్లవు తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

దళిత బస్తీ ఇళ్లల్లో జ్యోతి ప్రజ్వలన



తాండూర్: మండలంలోని దళిత బస్తీ ఇళ్లల్లో సోమవారం భక్తి ప్రపత్తులతో జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. మండల ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జగద్గురు శంకరాచార్య విద్యారణ్య భారతిస్వామి దళిత బస్తీ ఇళ్లకు వెళ్లి జ్యోతిని వెలిగించారు. ఆ తర్వాత ముత్యాల పోచమ్మ దేవాలయ సన్నిధిలో ధర్మ ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో వేద పండితులు, బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

భీమారం: మండల కేంద్రంలో ఆదివారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. పెంద్రి పద్మనాభరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ప్రతిమతో పాటు మెట్లను అలంకరించారు.

'నిషేధిత ప్లాస్టిక్ వాడొద్దు'

నస్పూర్: పట్టణ పరిధిలోని దుకాణాదారులు రోడ్లపై చెత్త పడవేయొద్దని మున్సిపల్ కమిషనర్ రమేశ్ సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా సోమవారం ఆయన పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్లపై చెత్తను వేసి కాల్చుతున్న వారికి, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారికి రూ.15వేలు జరిమానా విధించారు. నిషేధిత ప్లాస్టిక్‌ని వాడొద్దని కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు శీపతి సురేశ్, శివరామకృష్ణ, వార్డు ఆఫీసర్ నర్సింహులు, సిబ్బంది పాల్గొనారు.

ఆటల్లో గెలుపోటములు సహజం

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

కాసిపేట: మండలంలోని ముత్యంపల్లి మైదానంలో షేక్ వలీ హైదర్ స్మారక జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సోమవారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలోని ముత్యంపల్లిలో భారీ టోర్నమెంట్ నిర్వహించడం, వివిధ ప్రాంతాల నుంచి 36జట్లు రావడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు దోహదపడుతాయన్నారు. ఆటలో గెలుపు, ఓటములు సహజమని క్రీడాకారులు నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం ఇటీవల జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభచూపిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విక్రమ్‌రావు, సర్పంచ్ ఆడె బాదు, ఉపసర్పంచ్ తిరుపతి, సర్పంచ్‌లు, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఏఎంసీ ఏరియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కన్నెపల్లి జెడ్పీటీసీ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సెలర్ ఎలిగేటి సుజాత, బీఆర్ ఎస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్



చెన్నూర్‌రూరల్: పాల్గొన్న అధికారులు



వేమనపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ

చెన్నూర్‌రూరల్: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా స్పందన కరువయ్యింది. ప్రజావాణిలో మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీడీవో టి.శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్‌పాండే, ఎంఈవో రాధాకృష్ణమూర్తి, ఏవో కవిత, ఈజీఎస్ ఏపీవో గంగాభవాణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేమనపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించగా ఎలాంటి దరఖాస్తులు రాలేదు.

భీమారం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాధులు రాలేదు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



రామకృష్ణాపూర్: అరెస్టయిన నాయకులు

రామకృష్ణాపూర్/భీమిని/కాసిపేట/నెన్నెల/బెల్లంపల్లిరూరల్/మందమర్రిరూరల్: గ్రామపంచాయతీ నిధుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరుకు నిరసనగా రేవంత్‌రెడ్డి తలపెట్టిన ధర్నాను అడ్డుకోవటానికి కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేశారు.సర్పంచ్‌లు అనేక సమస్యలతో సతమతమవుతున్నా, ప్రభుత్వాలు పట్టించుకోకుండా అభివృద్ధికి అడ్డుపడుతూ వారి మరణాలకు కారణమవుతున్నాయని మండిపడ్డారు. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెరాజు, గోపతిరాజన్న, మేకల శ్రీనివాస్, కన్నెపల్లి మండల అధ్యక్షుడు ఏల్పుల రోహిత్, నెన్నెల మండల అధ్యక్షుడు, గుండ్లసోమారం ఎంపీటీసీ దాగం రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రాజేష్, యువజన కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్, మందమర్రిలో పీసీసీ సభ్యులు రమేష్, ముజాయిద్, ఉపేందర్‌గౌడ్, జీవన్‌కుమార్, లక్ష్మణ్, రాజ్‌కుమార్, సంతోష్ అరెస్టైన వారిలో ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మందమర్రిరూరల్: పల్లెల్లో మహిళా భవనాలు మంజూరు చేసినందుకు గాను మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జెడ్పీటీసీ రవి, సర్పంచ్ ఫర్వీనా సుల్తానా, కో ఆప్షన్ మెంబర్ నజీరొద్దిన్, నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: మహిళా సంఘాల అభ్యున్నతే ధ్యేయంగా గ్రామాల్లో మహిళా సంఘ భవనాలను నిర్మించనున్న నేపథ్యంలో మండలంలోని కాచన్‌పల్లిలో మహిళలు సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

సంక్షిప్త వార్తలు

'విద్యార్థి సంఘాలకు లీగల్ నోటీసులు సరికాదు'

రామకృష్ణాపూర్: అక్రమాలను ప్రశ్నించినందుకు విద్యార్థి సంఘాల నాయకులకు లీగల్ నోటీసులు పంపించటం సరికాదని నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పురేళ్ల నితీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని అధిక ఫీజులతో తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని పేర్కొన్నారు.

కేక్ కట్ చేసిన ఆర్డీవో

నెన్నెల: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బెల్లంపల్లి ఆర్డీవో శ్యామలదేవి రెవెన్యూ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సిబ్బంది ఆర్డీవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితో మండలాభివృద్ధికి పాటుపడాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో వరలక్ష్మి, డెప్యూటీ తహసీల్దార్ ప్రకాష్, ఆర్ఐ గణేష్, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంపీవో శ్రీనివాస్, ఏఈవో రాంచందర్‌లు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మండలంలోని దొనబండలో సోమవారం లక్సెట్టిపేట త్రైత సిద్ధాతం–ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేధిక ఆధ్వర్యంలో ఇంటింటా త్రైత సిద్ధాత భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు.

బాధ్యతలు స్వీకరణ

వేమనపల్లి: అమెరికాకు సెలవుపై వెళ్లి తిరిగి వచ్చిన స్వర్ణలత ఎంపీపీగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఫిబ్రవరి 2022లో ఆమె వ్యక్తిగత సెలవుపై వెళ్లగా, డిసెంబర్ 31న మళ్లీ స్వదేశానికి వచ్చారు. తిరిగి ఆమె బాధ్యతలను చేపట్టారు.